తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ఆసిఫాబాద్‌రూరల్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ తెలంగాణ అమర వీరుల చిత్ర పటాలకు నివాళులర్పించి జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్, జిల్లా అటవీశాఖ కార్యాలయంలో అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, డీపీవో భిక్షపతి, డీఆర్‌డీవో దత్తరావు, ఏఎస్పీ చిత్తరంజన్, డీఎస్పీ రామానుజం, తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు.


జిల్లా పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే


జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

పెంచికల్‌పేట్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుష్పలత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అల్బర్ట్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కొమురయ్య, ఎంఆర్‌సీలో ఎంఈవో రమేశ్‌బాబు, రైతు వేదికలో ఏవో మనీషా, జెడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం విజయ నిర్మల, కేజీబీవీలో ఎస్‌వో కవిత జెండా ఆవిష్కరించారు.

దహెగాం: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మునవర్ షరీఫ్, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి సజీవన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై విక్రమ్, ఐకేపీలో ఏపీఎం చంద్రకిరణ్, పశువైద్యశాలలో పశువైద్యాధికారి రమేశ్, సబ్‌స్టేషన్‌లో ఏఈ రవీందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్‌చార్జి వైద్యాధికారిని అశ్వినీ, ఎమ్మార్సీలో ఎంఈవో శ్రీనివాస్, సహకార సంఘంలో చైర్మన్ కోండ్ర తిరుపతి గౌడ్, వ్యవసాయ శాఖలో ఏఈవో వంశీ, స్థానిక పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేకాధికారి రవి జాతీయ జెండా ఎగురవేశారు.

బెజ్జూర్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ ఆవరణ ఎదుట పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాలు ఎగురవేశారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బండారి ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ రామ్మోహన్, ఎఫ్‌ఆర్‌వో కార్యాలయం ఎదుట ఇన్‌చార్జి ఎఫ్‌ఆర్‌వో జాజిరాల శ్రావణ్ కుమార్, సహకార సంఘం కార్యాలయం ఎదుట చైర్మన్ ప్రకాశ్, ఆయా ప్రభుత్వ పాఠశాలల ముందు ఆయా ప్రభుత్వ ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఉంద్రా జగ్గాగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్, బూస శంకర్, హకీం, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూమేశ్వర్, ఎంపీడీవో కార్యాలయంలో ఏడీఏ వెంకట్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మధుకర్, ఎఫ్‌ఆర్‌వో కార్యాలయంలో మజరొద్దీన్, ఐకేపీలో జగదీశ్వర్, ఎంఆర్సీలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ అశ్విని, కెరమెరి, గోయగాం ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎం ప్రకాశ్, చంద్రశేఖర్ త్రివర్ణ పతాకం ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు, గ్రామ కార్యదర్శులు జెండాలను ఆవిష్కరించారు.

లింగాపూర్: మండల కేంద్రంతో పాటు మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, ఆస్పత్రి, మహిళా సంఘాల కార్యాలయాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.

కాగజ్‌నగర్‌టౌన్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో, తెలంగాణ తల్లి చౌరస్తాలలో ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు జాతీయ జెండా ఎగురవేశారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నదాన సత్రం సమీపంలో జెండా ఎగురవేశారు. రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి జెండాను ఎగురవేశారు.

సిర్పూర్(టి): మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ జాతీయజెండా ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రహిమొద్దీన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కమలాకర్ జెండా ఎగురవేశారు.


సిర్పూర్ (టి): జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో


కౌటాల: తహసీల్దార్ కార్యాలయంలో..

కౌటాల: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కౌటాల పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, మండల విద్యాధికారి హన్మంతు, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్ కుమురం మాంతయ్య జాతీయ జెండా ఎగురవేశారు. ఏవో ప్రేమలత, ఎంపీవో మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రమోద్, బీజేపీ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు కుంచాల విజయ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నికోడే గంగారాం, కుమురం భీం చౌరస్తాలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగపూరే బండు జాతీయ జెండాలు ఎగురవేశారు.

రెబ్బెన: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగుర వేసి తెలంగాణ ఉద్యమ కారుల పోరాటాలను స్మరించుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి భిక్షపతి, తహసీల్దార్ కార్యాలయంలో సూర్యప్రకాష్, పీఏసీఎస్‌లో చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చంద్రశేఖర్, పీహెచ్‌సీలో డాక్టర్ సుజిత్, సబ్ స్టేషన్‌లో ఏఈ ఇమ్రాన్, ఐకేపీ కార్యాలయం వద్ద మండల సమాఖ్య అధ్యక్షురాలు అమృత, బీఆర్‌ఎస్ పార్టీ జెండా వద్ద పార్టీ మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, బీజేపీ జెండా వద్ద మండల అధ్యక్షుడు మల్రాజు రాంబాబు గోలేటి టౌన్‌షిప్ లోని ఏఐటీయూసీ కార్యాలయంలో బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, ఐఎన్‌టీయూసీ కార్యాలయం వద్ద ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ జెండాలు ఎగురవేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడు వేణుకుమార్ తండ్రిని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శాలువాతో సత్కరించారు.

తిర్యాణి: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మల్లేశ్, వ్యవసాయశాఖ కార్యాలయంలో వినయ్, పశువైద్యశాలలో వైద్యుడు సాగర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

చింతలమానెపల్లి: మండలంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ దౌలత్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఇస్లావత్ నరేశ్, ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు జెండా ఆవిష్కరించారు.ఐ

వాంకిడి: రాష్ట్ర ఆవతరణ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకం ఎగురవేశారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకున్నారు.


పెంచికల్‌పేట్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్


దహెగాం: తహసీల్దార్ కార్యాలయంలో..


కెరమెరి: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్


లింగాపూర్: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో


రెబ్బెన: తెలంగాణ అమరుడు వేణుకుమార్‌గౌడ్ తండ్రిని శాలువాతో సన్మానిస్తున్న తహసీల్దార్


బెజ్జూర్: జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై ప్రవీణ్ కుమార్

క్లుప్తంగా

పశువులను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు


పోలీసులు పట్టుకున్న పశువులు

బెజ్జూర్: పశువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆరు ఎద్దులను పెద్దపల్లికి తరలిస్తున్నారన్న సమాచారంతో మండల కేంద్రం సమీపంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సోమవారం తనిఖీలు చేసి పట్టుకున్నారు. పెద్దపల్లి గ్రామానికి చెందిన గౌస్ ఖాన్, సల్మాన్ ఖాన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చెట్లు నరికిన వారిపై కేసు

పెంచికల్‌పేట్: పెంచికల్‌పేట్ రేంజ్ పరిధిలోని చెడ్వాయి రిజర్వ్ ఫారెస్టులో నీలగిరి చెట్లను నరికిన కొత్త సార్సాల గ్రామానికి చెందిన పుల్ల మల్లేష్, గణేశ్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్‌ఆర్వో అనిల్ కుమార్ సోమవారం తెలిపారు. అడవిలోకి అక్రమంగా ప్రవేశించి అడవులకు నష్టం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాల స్థలం కబ్జా


పాఠశాల స్థలంలో వేసుకున్న గుడిసె

బెజ్జూర్: మండల కేంద్రంలోని అంబేడ్కర్‌నగర్‌లో గల ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని ఆక్రమించుకొని కొందరు గుడిసెలు వేసుకున్నారు. వాటిని తొలగించాలని ప్రధానోపాధ్యాయుడు సాయికుమార్ బెజ్జూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలం కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని తమ పాఠశాలకు చెందిన భూమిని తమకు అప్పగించాలని హెచ్‌ఎం కోరారు.

యువత చెడు మార్గాలు వీడాలి

కెరమెరి: యువత చెడు మార్గాలు వీడాలని ఎస్సై మధుకర్ అన్నారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని సుర్దాపూర్‌లో మాట్లాడారు. పోలీసులు మీకోసమే ఉన్నారని, ఏ సమస్య ఉన్నా సంప్రదించాలని సూచించారు. యువత సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం యువతకు వాలీబాల్ కిట్ అందించారు.

నర్సరీ ప్రారంభం

కెరమెరి: మండలంలోని సుల్తాన్‌గూడలో సోమవారం తహసీల్దార్ భూమేశ్వర్ నర్సరీని ప్రారంభించారు. ఇప్పటికే మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో ఒక్కో నర్సరీ ఉండగా 3.75 లక్షల మొక్కలు ఉన్నాయి. ప్రారంభించిన కన్వర్షన్ నర్సరీలో 1.57 లక్షల మొక్కలను పెంచుతున్నట్లు ఎంపీడీవో అంజద్‌పాషా, ఈజీఎస్ ఏపీవో మల్లయ్య తెలిపారు. ఆయన వెంట ఈసీ అక్యానాయక్ ఉన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరణలో అపశృతి

కౌటాల: కౌటాల ఐకేపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. ఏపీఎం ముక్తేశ్వర్ జాతీయ జెండాను తలకిందులుగా ఎగుర వేశారు. జెండాను గమనించకుండా అధికారులు జాతీయ గీతం పాడారు. అనంతరం మండల అధికారులు, ప్రజాప్రతినిధులు అక్కడి నుండి వెళ్లిన తర్వాత సిబ్బంది గమనించి జెండాను కిందికి దించి మళ్లీ ఎగురవేశారు.

తహసీల్దార్‌కు సన్మానం

రెబ్బెన: ఇటీవల బదిలీపై వచ్చిన రెబ్బెన తహసీల్దార్ సూర్యప్రకాశ్‌ను సోమవారం పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా కలిసి శాలువాలతో సన్మానించారు. అలాగే బదిలీపై వచ్చిన డిప్యూటీ తహసీల్దార్ లలితకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ పల్లె ప్రకాశ్‌రావు, మాజీ ఎంపీటీసీలు కొవ్వూరి శ్రీనివాస్, పెసరి మధునయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్, మాజీ సర్పంచ్ గంటుమేర, నాయకులు వెంకటేశం, సుదర్శన్ గౌడ్, గోగర్ల రాజేశ్, చిరంజీవిగౌడ్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజమే లక్ష్యం

ఆసిఫాబాద్‌రూరల్: క్షయ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి వినోద్ అన్నారు. మండలంలోని అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వెంకటేశ్‌తో కలిసి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో టీబీ నిర్ధారణ పరీక్షలు నిరంతరం కొనసాగుతాయన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందించాలి

పెంచికల్‌పేట్: ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మండలంలోని ఎల్కపల్లిలో సోమవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబుతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం మొదటివిడతలో నియోజవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేసిందని తెలిపారు. ఎమ్మెల్యే హరీశ్‌బాబు మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులను ఎంపిక చేయాలని సూచించారు. ఎంపీడీవో అల్బర్ట్, నాయకులు సముద్రాల రాజన్న, కృష్ణ, కుకిడే రాజేశ్వర్, చప్పిడే సత్యనారాయణ, అనంతరావు, నారాయణ, రాజు తదితరులు ఉన్నారు.


ప్రొసీడింగ్స్ ఇస్తున్న ఎమ్మెల్సీ విఠల్, ఎమ్మెల్యే హరీశ్‌బాబు

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్‌రూరల్: సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. మండలంలోని వంజీరి గ్రామంలో పార్వతి చంద్రశేఖర్‌లకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కోట ప్రసాద్, ఏడీఏ మనోహర్, నాయకులు సంతోష్, కార్తీక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

దహెగాం(సిర్పూర్): జిల్లాలోని యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని, హైందవ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మండలంలోని ఇట్యాలలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ జయంతి అధికారికంగా నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. ఆరె కులస్తులు రాజకీయాల్లో ఎదుగుదలకు కట్టుబడి ఉంటామన్నారు. అంతకుముందు ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాదారాం, ఇట్యాల గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడు తుకారాం, కన్వీనర్ లొనారె మధుకర్, మాజీ జెడ్పీటీసీలు సత్యనారాయణ, రామారావు, నాయకులు పాల్గొన్నారు.


విగ్రహావిష్కరణలో ఎమ్మెల్సీ విఠల్, తదితరులు

రెండో విడతలో 92 ఇళ్లు మంజూరు

తిర్యాణి: రెండోవిడతలో మండలానికి 92 ఇళ్లు మంజూరయ్యాయని ఎంపీడీవో మల్లేశ్ తెలిపారు. మండలంలోని నాయకపుగూడ, తిర్యాణి, చింతపల్లి గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం కోసం సోమవారం భూమిపూజ నిర్వహించారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు.

పంపిణీకి సిద్ధంగా పాఠ్యపుస్తకాలు


ఎమ్మార్సీ కార్యాలయంలో పుస్తకాలు

కాగజ్‌నగర్‌టౌన్: వేసవి సెలవులు ముగించుకుని మరో తొమ్మిది రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం కానుండడంతో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసేందుకు ఎమ్మార్సీ కార్యాలయానికి పుస్తకాలు చేరుకున్నాయి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా సీఆర్పీలు అర్జున్, రాజేశ్, తుకారాం, మధుకర్, రాజేశం, వార్ల ఉమేశ్‌లు పాఠ్యపుస్తకాలను సిద్ధం చేస్తున్నారు. విద్యార్థులకు సరిపడా పుస్తకాలు చేరుకున్నట్లు వారు తెలిపారు.

వాసవీమాతకు సారె

రెబ్బెన: ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో లోక కళ్యాణం కోసం సోమవారం మండలంలోని నంబాల ప్రసన్న పరమేశ్వర ఆలయంలో మనసారె కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు వాసవీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడిబియ్యం, సారె సమర్పించారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు రాచకొండ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం జిల్లాలోని అన్ని మండలాల్లో మన అమ్మవారికి మన సారె కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలువేరు రమేశ్, మహిళా సంఘం అధ్యక్షురాలు పుల్లూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

దహెగాం: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మంజూరైన వారు ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు లగ్గామ దామోదర్, సహకార సంఘం వైస్‌చైర్మన్ రాపర్తి ధనుంజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్: మండలంలోని లింగాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజుగౌడ్, ఎంపీడీవో రాంచందర్, ఎంపీవో రజనీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకేందర్, రమేశ్, ఆత్రం అనిల్, చవాన్ సునీల్, తదితరులు పాల్గొన్నారు.

కౌటాల: కాంగ్రెస్‌తోనే పేదల అభివృద్ధి సాధ్యమని కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ప్రజల చిరకాల సొంతింటి కలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేరుస్తున్నారని తెలిపారు. ఎంపీవో మహేందర్‌రెడ్డి, ఏఈ బద్రుద్దీన్, కార్యదర్శి సాయికృష్ణ, నాయకులు భీమయ్య, నాహీం, రవి తదితరులు పాల్గొన్నారు.


దహెగాం కల్వాడలో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

బెజ్జూర్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎంపీడీవో బండారి ప్రవీణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందుగులగూడ, ముంజంపల్లి గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. ఎంపీవో గౌరీ శంకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి విగ్రహావిష్కరణ

దహెగాం: మండలంలోని కల్వాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహావిష్కరణ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ముద్దు రాజేంద్రప్రసాద్, ప్రణవ్‌శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గత మూడు రోజులుగా పూజలు కొనసాగాయి. మహిళలు మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు హాజరై పూజలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భీం మ్యూజియంలో జెండా పండుగ


భీం సమాధిపై పూలు చల్లుతున్న రాజేశ్వర్

కెరమెరి: మండలంలోని జోడేఘాట్‌లో ఉన్న కుమురం భీం మ్యూజియంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా పండుగ నిర్వహించారు. భీం ఉత్సవ కమిటీ చైర్మన్ పెందోర్ రాజేశ్వర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భీం ప్రతిమకు పూలమాల వేసి నివాళులర్పించారు. భీం సమాధిపై పూలుచల్లి పూజలు నిర్వహించారు.

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

దహెగాం: భూభారతి చట్టం 2025లో భాగంగా నేటి నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మునవర్ షరీఫ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం దహెగాం, బీబ్రా, 4న కమ్మర్‌పల్లి, ఐనం 5న కోత్మీర్, పోలంపల్లి, 6న హత్తిని, లగ్గాం, 9న గిరవెల్లి, పంబాపూర్, 10న మొట్లగూడ, చౌక, 10న రావులపల్లి మొట్లగూడ, 11న కుంచవెల్లి, బొర్లకుంట, 12న దిగిడ, ఇట్యాల, 13న కల్వాడ, గొర్రెగుట్ట, 16న చినరాస్పెల్లి, పెనరికుంట, 17న అమరగొండ, కర్జి, లోహ 18న ఒడ్డుగూడ, ఈటపల్లి, 19న బ్రహ్మన్ చిచ్యాల, రాంపూర్, టేపర్‌గాం, 20న బామానగర్, చంద్రపల్లి గ్రామాల్లోని రైతువేదికలు, పంచాయతీ కార్యాలయాల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.

చింతలమానెపల్లి: మండలంలో మంగళవారం నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ దౌలత్ తెలిపారు. 3న అడెపల్లి, రణవెల్లి గ్రామాలలో ప్రారంభమై 20న సదస్సులు ముగుస్తాయని వివరించారు. రణవెల్లిలో 3, 4 తేదీ, అడెపల్లిలో 3వ తేదీన, డబ్బాలో 4, 5న, బూరెపల్లిలో 5, 6న, బాబాసాగర్‌లో 6న, కోర్సిని, రుద్రాపూర్‌లలో 9న, గంగాపూర్, హేటిగూడలో 10న, రవీంద్రనగర్1లో 11న, రవీంద్రనగర్2లో 12న, బాబాపూర్‌లో 13న, గూడెంలో 11, 12, 13వ తేదీలలో, కోయపెల్లి, లంబాడిహేటిలలో 16న, ఖర్జెల్లిలో 17న, చింతలమానెపల్లిలో 17, 18 తేదీలలో, దిందాలో 18, 19, 20 తేదీలలో, బాలాజీ అనుకోడలో 19వ తేదీలో సదస్సులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

కెరమెరి:మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లోని 46 గ్రామాల్లో నేటి నుంచి ఈ నెల 20 వరకు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ భూమేశ్వర్ తెలిపారు. 3న జోడేఘాట్, బాబేఝరి, కెలిబి, రపస్‌వాడ. 4న పట్నాపూర్, టోకెన మోవాడ్, చాల్‌బాడి, కెలికే, ఖైరి, 5న సుర్దాపూర్, ధనోరా, మెట్టపిప్రి, 6న పార్డ, హట్టి, 9న గోయగాం, భీమన్‌గోంది, పరంధోళి, కొటా, 10న సావర్‌ఖెడా, కొఠారి, కల్లెగాం, 11న భోలాపటార్, గౌరీ, కెరమెరి, 12న అగర్‌వాడ, అర్కెపల్లి, ఆరెపల్లి, చింతకర్ర, 13న ఏసాపూర్, అంతాపూర్, ఝరి, 16న దేవాపూర్, మోడి, 17న ఇందాపూర్, సాకడ, సాంగ్వి, 18న కరంజివాడ, జన్కాపూర్, పిప్రి, 19న నిసాని, దేవుడ్‌పల్లి, ముర్కలొంక, 20న నర్సాపూర్, నాగాపూర్, అనార్‌పల్లి, లక్మాపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.